# ఆదివరాహమూర్తి తన ముట్టెతో భూమాతను పైకి ఎత్తిన భూమే భారతభూమి!- ముక్కోటి దేవతలు వెలసిన ముక్తిప్రద భూమీ భారతదేశమే!

## -ఇక్కడ పుట్టిన వేదశాస్త్రాలే విశ్వమంతటా విజ్ఞాన వెలుగులయ్యాయి!- -ఎందరో దేవతలు పుట్టినా మన ఆరాధన ఒక్కరికే చెందుతుంది!!!







సర్వదేవనమస్కారం కేశవం ప్రతిగచ్ఛతి అన్నారు పెద్దలు! ఎవరికిష్టమైన దేవతలను ఎవరు పూజించినా ఉన్న పరమాత్ముడూ, పరంధాముడూ అయిన కేశవునికే దక్కుతుంది. కృతయుగం నుంచీ ఇప్పటి కలియుగం వరకూ ఆయన ఎన్నో అవతారములలో అవధనవతరించాడు. సృష్టికి ముందున్నది నారాయణమే! నారము అంటే నీరు. సృష్టికి ముందంతా నీరే ఉన్నది. నారాయణుడే నీటిని విశ్వమంతటనూ విస్తరించి, ఆ నీటి నందే ఆయన విశ్రమించాడు. నీట ఉన్న భూమిని ఉద్ధరించాలన్నప్పుడు ఆదినారాయణునికే సాధ్యం అని దేవతలందరూ గ్రహించారు. ఆయన్ను ప్రార్థించారు. ఆయన వరహ అవతారము నెత్తి, తన ముట్టెతో భూమిని పైకెత్తవలసి వచ్చింది. బ్రహ్మదేవుని నాసికారంధ్రము నుంచీ ఓ చిన్న వరాహం వచ్చింది. ఆ వచ్చిన వరాహము చిటికిన వేలంత కూడా లేదు. క్రమక్రమంగా కనురెప్పపాటులోనే బ్రహ్మాండమంత విస్తృతిగా శరీరాన్ని విస్తరింపచేసింది. ఎంత పెద్దగా పెరిగిందో, అంత బిగ్గరగానూ అరిచింది. మరీచి, సనకాదులు, మనువు, జనలోక, తపోలోక సత్యలోకముల్లో ఉండే మునులంతా వచ్చారు. దివ్యమంత్రోచ్చారణ చేసారు. ఆ వరాహం ఇంకా ఇంకా పెద్ద అరుపులు అరుస్తూ శరీరాన్ని పెంచి నీటిలో అడుగు వేసింది. తోకను పైకెత్తి, ముట్టిని వంచి జలరాశిలో ములిగింది. ఆ జలరాశి అడుగున ఉన్న భూమి తన ముట్టిపై నిలుపుకుని బయటకు వచ్చింది. ఆ స్వామి తెల్లని కర్పూరం వంటి దేహంతో ఉన్నారు. అందుకే మన పెద్దలు చదివే మంత్ర ప్రవరలో శ్వేతవరాహ కల్పే అని ప్రారంభిస్తారు. స్వామివారు తెచ్చిన భూదేవి బంగారు ముక్కెరలా ఉన్నది. అందుకే భారత భూమిని బంగారు భూమి అన్నారు. బంగారం, వెండి, రాగి, ఇనుము వంటి అనేక లోహాలూ, రత్నాలూ, వజ్రాలు, మాణిక్యాల వంటి నవరత్నాలన్నీ మన భూగర్భంలో ఉన్నాయ్. మనం తినే ఆహారం భూమిపైనా, భూమిలోనా లభిస్తుంది. ఆయుర్వృద్ధినీ, ఆరోగ్యాభివృద్ధినీ పెంపు చేసే ఔషధ మొక్కలు లభిస్తాయ్. శ్రీ మహా విష్ణువే 'ధన్వంతరి'గా కొలువబడుతూ ఆరోగ్యదేవతగానూ పూజలనందుకుంటున్నారు. మన పృధ్విలో దొరకని వస్తు సామాగ్రి లేదు. సకల సంపత్కారిగా మన భూమాతని ప్రసాదించినది దేవుడు శ్రీమహావిష్ణువే! సృష్టికర్త, 'స్థితి కారకుడు, లయకారకుడు. సృజింపబడేవాడూ ఆయనే, సృజింపబడే సమస్తమూ ఆయనే! ఆయనే శ్రీహరి! ఆయనే కేశవుడు! ఆయనే ఆదిదేవుడైన శ్రీకృష్ణుడు గోలోక కృష్ణుడూ ఆయనే! పుండరీకాక్షుడూ ఆయనే! అందుకే మన భూమాత, భూదేవి, భాగ్యలక్ష్మి, భారతభారతి, జలరాశి నుండీ సకల సౌభాగ్య, సస్య, శ్యామల, కోమల, సుజల, సుఫల లక్ష్మిగా ఉద్ధరించినందుకు కృతజ్ఞతా పూర్వకమైన స్తుతి చేసింది. ఆ స్తుతి పృధ్వీస్తుతిగా ప్రసిద్ధి నొందింది.



**నమస్తే పుండరీకాక్ష తుభ్యం శంఖ గదాధర**
**మాం ఉద్ధరాస్మాదద్యత్వం త్వత్తోహం**
**పూర్తముత్తితాః**
**త్వయాహ ముద్ధృతా పూర్వం తన్మయాహం**
**జనార్దనః!**
**తధన్యానిచ భూతాని గగనాధీన్యశేషతః**
**నమస్తే పరమాత్మన్ పురుషాత్యన్నమోస్తుతే!**
**ప్రధాన వ్యక్తభూతాయ కాల భూతాయ నమః॥**
**త్వంకతా సర్వభూతా నాంత్వం పాతాత్వం**
**వినాశకృత్!**
**సగాదిఘప్రభో, బ్రహ్మవిష్ణు రుద్రాత్మరూపధృత్**
**సంభక్షయిత్వా సకలం జగత్యేకాణవీకృతే**
**శేషేత్వమేవ గోవిన్ద చిన్త్య మానో మనీషిభిః।**

– అంటూ భూమాత సుదీర్ఘ శ్లోకాలనుచ్ఛరిస్తూ, భూయో భూయో నమః' అంటూ స్తుతించింది

(పృధ్వీవ్చువాచను స్థలాభావంతో పూర్తిగా వివరించలేదు మీరు పృధ్వీ శ్లోకావళిని పూర్తిగా నిత్యం పఠించినచో కోరిన కోరికలు నెరవేరతాయి)

ఓ పుండరీకాక్షా! శంఖచక్రగదాధరా! నీకు నమస్కారం. నీ దివ్యరూపం ఎవరికీ గోచరం కాదు. అవతారాలు ఎత్తినప్పటి రూపాలనే దేవతలంతా అర్చిస్తున్నారు. మనోనేత్రాలతో, బుద్ధితో ఏది గ్రహించకలుగుతారో ఆ రూపంలో నీవే దర్శనమిస్తావు. నీచే ఇలా ఉద్ధరింపబడడం చేత లోకం నిన్ను 'మాధవా' అంటుంది.

**కలియుగమున శ్రీ వేంకటేశ్వరుడవు నీవే స్వామీ!**
**ఏమని నిన్ను వర్ణించగలను! ఎప్పుడు**
**వెలిసావని చెప్పగలను!**
**ఎంత అందమైన చందమామ వయా! కోటి**
**సూర్యులూ**
**నీ ముఖవదనార విందములకు**
**సాటిరారుకదయ్యా!**
**ఓం శిరసి వజ్రకిరీటం**
**వదనే శశివర్ణ ప్రకాశం**
**ఫాలే కస్తూరి శ్రీగంధ తిలకం**
**కర్ణే వజ్ర కుండల శోభితం**
**నాసికాయాం సువాసిక పుష్పదళం**
**నయనే శశివర్ణ ప్రకాశం**
**కంఠే సువర్ణ పుష్ప మాలాలంకృతం**
**హృదయే శ్రీనివాస మందిరం**
**కరే కరుణాభయసాగరం**
**భుజే శంఖ చక్రగదాధరం**
**స్కంధే సువర్ణయజ్ఞోపవీతభూషణం**
**సర్వాంగే స్వర్ణ పీతాంబరం ధరం.**
**పాదే పరమానందరూపం**
**సర్వపాపనివారకం– సర్వం స్వర్ణవ్యం**
**నామపావనం శ్రీ వేంకటేశం**
**శ్రీనివాసం తిరుమలేశం**
**నమామి శ్రీ వేంకటేశం**
**శ్రీ శ్రీనివాస కులదైవతంనః– శ్రీశ్రీనివాసం**
**పమదైవతంనః**
**శ్రీశ్రీనివాస పరమంధనంనః!**
**శ్రీశ్రీనివాసపరమాగతిర్నః**
**వృషశైలాధిప ఏవదైవతంనః**
**వృషభాదీశ్వర ఏవదైవతంనః**
**ఫణి శైలా ధిప ఏవదైవతంనః**
**భగవాన్ వేంకట ఏవ దైవతం నః**
**మా కుల దైవపతీ, వేంకట పతీ, శ్రీపతీ, మా**
**ఇలవేల్పువైన అలిమేలుమంగాసమేత**
**వేంకటాచలపతీ– నిన్నెంతగా వర్ణించననూ**
**తృప్తిలేదయ్యా!**
**పాహిమాం పాహిమాం! రక్షమాం!**













